షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 St Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 158 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 158 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 24 April 2025 PAGES : 8 PRICE : 3/-

# ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

## దాడి సూత్రధారులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేసిన ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 23)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ బుధవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ హేయమైన దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన వాన్స్, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ఆగ్రాలో ఉన్న వాన్స్.. ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడుతూ, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో భారత ప్రజలకు అమెరికా అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో అవసరమైన పూర్తి సహాయాన్ని మిగతా 2లో

# పాకిస్థాన్ పౌరులకు భారత్‌లో ప్రవేశం లేదు కేంద్రం సంచలన నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 23)



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిని భారత్ అత్యంత తీవ్రంగా పరిగణించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు దౌత్యపరంగా కఠిన చర్యలకు దిగింది. పహల్గాం ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ(%ూఎఐ%) పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించిన కేంద్రం.. ఆ దేశంతో దౌత్య సంబంధాలకు సంబంధించి ఐదు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు.

**పాకిస్థాన్‌తో కుదుర్చుకున్న సింధూ నదీ జలాల ఒప్పందం-1960 వెంటనే నిలిపివేత**

అటారీలోని ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు తక్షణమే మూసివేత. సరైన ధ్రువపత్రాలతో భారత్‌కు వచ్చినవాళ్లు మే 1లోపు తిరిగి వెళ్లిపోవాలని ఆదేశం సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషేధం. దీని కింద గతంలో ఇచ్చిన వీసాలూ రద్దు. ఈ వీసా కింద ఇప్పటికే భారత్‌లో ఉన్న పాక్ పౌరులు 48 గంటల్లో స్వదేశానికి వెళ్లిపోవాలని అల్టిమేటం. భారత్‌లోని పాక్ హైకమిషన్‌లో ఉన్న సైనిక, వాయు, నౌకాదళ సలహాదారులు వారం రోజుల్లో దేశం వీడాలని ఆదేశం. ఇదే సమయంలో భారత్ సైతం ఇస్లామాబాద్‌లో ఉన్న త్రివిధ దళాల సలహాదారుల్ని ఉపసంహరించుకుంటుందని వెల్లడి

ఇరు వైపులా దౌత్య కార్యాలయాల్లో సిబ్బందిని 55 నుంచి 30కి కుదించాలని నిర్ణయం. మే 1వ తేదీ నుంచి ఇది అమల్లోకి వస్తుందని స్పష్టీకరణ

**ఉగ్రదాడిలో 26మంది మృతి: కేంద్రం ప్రకటన**

జమ్మూకశ్మీర్‌లో విజయవంతంగా ఎన్నికల నిర్వహణ, ఆర్థికాభివృద్ధి వైపు దూసుకెళ్తున్న వేళ పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత్ ఆరోపించింది. పహల్గాం దాడిలో 25 మంది భారతీయులు, ఓ నేపాల్ జాతీయుడు మృతి చెందినట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేసిన ఆయన.. ఇటీవల తహవ్వుర్ రాణాను భారత్‌కు రప్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ భేటీ జరగనున్నట్లు తెలుస్తోంది.

# 35 ఏళ్లలో తొలిసారి... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు

### పహల్గామ్ పర్యాటకుల హత్యలపై కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు, బంద్
### సివిల్ సొసైటీ, వ్యాపారులు, ఉద్యోగులతో సహా అన్ని వర్గాల భాగస్వామ్యం
### పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని ఆందోళన



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 23)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయ బుధవారం నాడు నిరసనలతో అట్టుడికింది. ఈ దారుణ మారణకాండను ఖండిస్తూ లోయ వ్యాప్తంగా సంపూర్ణ బంద్ పాటించారు. గత 35 ఏళ్లలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో ఇలాంటి సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి ఈ రక్తపాతాన్ని తీవ్రంగా ఖండించారు. పౌర సమాజ సభ్యులు, వ్యాపార సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, సాధారణ పౌరులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి హింసాత్మక చర్యలను ఏమాత్రం సహించరాదని నిరసనకారులు అధికారులను డిమాండ్ చేశారు. శాంతి, న్యాయం, మత సామరస్యానికి కశ్మీరీలు కట్టుబడి ఉన్నారని ఈ నిరసన ప్రదర్శన చాటి చెప్పింది. మరోవైపు, కశ్మీర్‌లోని అన్ని పాఠశాలల్లోనూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బుధవారం ఉదయం అసెంబ్లీల సమయంలో మరణించిన పర్యాటకుల ఆత్మశాంతి మిగతా 2లో

# ఉగ్రదాడికి త్వరలో గట్టిబదులిస్తాం



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 23)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై కంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని..ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# పహల్గాం దాడి.. ప్రధాని మోదీ అధ్యక్షతన కేబినెట్ కమిటీ సమావేశం



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 23)

ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ సమావేశమైంది. దిల్లీలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ఈ ఉన్నత స్థాయి భేటీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ తదితరులు హాజరైనట్లు తెలుస్తోంది. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై చర్చ, స్పందించాల్సిన తీరు, భద్రతా చర్యలు.. తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. దాడి ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించిన అమిత్ షా.. తదనంతరం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కమిటీలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఉన్నప్పటికీ.. అమెరికా పర్యటనలో ఉన్నందున హాజరుకాలేదు. అయితే, దాడి ఘటన నేపథ్యంలో ముందస్తుగా ఆ పర్యటన ముగించుకొని ఆమె స్వదేశానికి బయలుదేరారు. ఈ సమావేశంలో కేబినెట్ కార్యదర్శి మిగతా 2లో

# పహల్గామ్ ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది

### ఉగ్రదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి
### వారి గౌరవార్థం జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 23)

మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండా అవనతం పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలిచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని తెలిపారు. "పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది. ఈ దాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. మిగతా 2లో

# ఒవైసీ వ్యాఖ్యలపై మాజీ కల్నల్ ఆగ్రహం

### పహల్గామ్ ఉగ్రదాడిపై ఎంఐఎం నేత ఒవైసీ వ్యాఖ్యలు నిఘా వైఫల్యమని, కేంద్రం బాధ్యత వహించాలని విమర్శ
### రాజకీయ ప్రయోజనాలకే ఆరోపణలన్న మాజీ కల్నల్ అనూప్ సింగ్
### క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే సంస్థలపై నిందలొద్దని హితవు

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 23)

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోర ఉగ్రదాడిపై ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు



# మనమంతా ఒక్కటే.. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో కేంద్రానికి సహకరిస్తాం: ఖర్గే

(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, ఏప్రిల్ 23)

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేమరోసారి స్పందించారు. ఈ ఉగ్రదాడి మన దేశ ఐక్యత, సమగ్రతపై ప్రత్యక్ష దాడిగా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు కేంద్రంతో సహకరించేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు. " రాజకీయాలకు ఇది సమయం కాదు. పహల్గాం ఉగ్రదాడిలో నేరస్థులను న్యాయస్థానంలో నిలబెట్టాలి. బాధితులకు న్యాయం జరగాలి. మన దేశ ఐక్యత, సమగ్రతపై ప్రత్యక్ష దాడి జరిగింది. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించివేసేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తాం.



పహల్గాంలో జరిగిన ఘటన గురించి జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లాతో మాట్లాడాను. ఈ విషయంపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గురువారం సమావేశం కానుంది" అని 'ఎక్స్' వేదికగా ఖర్గే వెల్లడించారు. "భారత్‌పై ప్రత్యక్ష దాడి జరిగింది. యావత్ దేశమంతా షాక్‌కి గురైంది. ఈ దాడికి పాకిస్థాన్‌కు చెందిన ఒక ఉగ్రసంస్థ బాధ్యత వహిస్తోంది. అయితే.. మనకు జరిగిన అన్యాయానికి తగిన బదులు ఇవ్వాలి. మనమంతా ఒక్కటే. కలిసి కట్టుగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడదాం. ఉగ్రవాదులను ఏరి పారేసేందుకు కేంద్రం మరింత తీవ్రంగా కృషి చేయాలి. జమ్మూకశ్మీర్ భద్రతపై పర్యటకులకు నమ్మకం కలిగించాలి. మరికొన్ని రోజుల్లో అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఆ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎలాంటి ఉగ్రదాడులకు అవకాశం ఇవ్వకుండా భద్రతా బలగాలను మరింత పటిష్ఠం చేయాలి" అని సూచించారు.

## మొదటిపేజీ తరువాయి

## ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్‌ల మద్దతు, సంఘీభావ సందేశాలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపినట్లు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ప్రధాని మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ దాడిపై సంతాపం తెలిపారు. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఈ దాడిని తీవ్రంగా ఖండించిన ట్రంప్, సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నిలుస్తాయని ఉద్ఘాటించారు. ఈ పిరికిపంద చర్యకు పాల్పడిన వారిని, దాని వెనుక ఉన్న శక్తులను కఠినంగా శిక్షించడానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడికి స్పష్టం చేసినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## 35 ఏళ్లలో తొలిసారి... ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయలో తీవ్ర నిరసనలు

కోసం ప్రత్యేక ప్రార్థనలు, సంతాప సమావేశాలు నిర్వహించారు.

**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింని ఒమర్ చెప్పారు: ఖర్గే** ఈ దాడి ప్రభావం స్థానిక పర్యాటక ఆధారిత ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గత కొన్నేళ్లుగా కశ్మీర్‌లో పర్యాటక రంగం క్రమంగా పుంజుకుంటున్న తరుణంలో ఈ దాడి జరగడం గమనార్హం. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బెంగళూరులో మాట్లాడుతూ, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తనకు తెలిపారని వెల్లడించారు. "వేసవి కాలం ఇప్పుడే ప్రారంభమైంది, పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం మొదలుపెట్టే సమయం ఇది. కశ్మీర్‌కు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. వారు పూర్తిగా పర్యాటక ఆదాయంపైనే ఆధారపడతారు. ఈ దాడితో ఈ ఏడాది ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని, పర్యాటకమే ప్రధాన జీవనాధారం అయినందున తాము తీవ్రంగా దెబ్బతిన్నామని ఒమర్ అబ్దుల్లా చెప్పారు" అని ఖర్గే వివరించారు.

## పహల్గాం దాడి.. ప్రధాని మోదీ అధ్యక్షతన కేబినెట్ కమిటీ సమావేశం

టీవీ సోమనాథన్, రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సహా ప్రధానమంత్రి ఇద్దరు ప్రిన్సిపల్ కార్యదర్శులు పీకే మిశ్రా, శక్తికాంతదాస్‌లు పాల్గొన్నారు. అంతకుముందు పహల్గాం ఉగ్రదాడిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన ఆయన.. భారత్ త్వరలోనే దీటుగా బదులిస్తుందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. దీనిని ఎదుర్కోవడంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని చెప్పారు.

## మనమంతా ఒక్కటే.. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంలో కేంద్రానికి సహకరిస్తాం: ఖర్గే

కాగా.. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడి (%ఆబినీబిజివీబిళీ ఊలిజీజీళిజీ జుశిశిబిబీది%)కి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చేపట్టాయి.

## పహల్గామ్ ఉగ్రదాడి తీవ్రంగా కలిచివేస్తోంది

ఈ క్లిష్ట సమయంలో ఐక్యంగా ఉందాం. మన భారత ఐక్యతను ఏ ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం... కలిసికట్టుగా ఉందాం. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది" అని పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు. ఈ ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

## ఒవైసీ వ్యాఖ్యలపై మాజీ కల్నల్ ఆగ్రహం

చర్చనీయాంశమయ్యాయి. ఈ దాడిని నిఘా వైఫల్యంగా ఒవైసీ అభివర్ణించడాన్ని మాజీ కల్నల్ అనూప్ సింగ్ తప్పుబట్టారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిఘా సంస్థలను నిందించడం సులభమని ఆయన అన్నారు. అనేక మంది పౌరుల మరణానికి కారణమైన పహల్గామ్ దాడి, ఉరీ, పుల్వామా ఘటనల కన్నా బాధాకరమని ఒవైసీ పేర్కొన్నారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ, నిఘా వర్గాల వైఫల్యమని ఆయన విమర్శించారు. ఈ ఆరోపణలపై అనూప్ సింగ్ స్పందిస్తూ, "రాజకీయ నాయకులు నిఘా సంస్థల పనితీరును ప్రశ్నించడం తేలిక. క్షేత్రస్థాయిలో మన బలగాలు ఎదుర్కొనే సవాళ్లను అర్థం చేసుకోకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు," అని ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో అన్నారు.

"పూర్తి అవగాహన లేకుండా నిఘా వ్యవస్థల గురించి మాట్లాడటం సరికాదు. ఆ సంస్థలు అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పనిచేస్తాయి. దాడి జరిగిన వెంటనే వారిని లేదా ప్రభుత్వాన్ని నిందించడం తప్పు. ఇది పరస్పరం వేలెత్తి చూపే సమయం కాదు, ఐక్యతతో మద్దతుగా నిలవాల్సిన సమయం," అని అనూప్ సింగ్ హితవు పలికారు. ఈ ఘటనను జాతీయ విషాదంగా అభివర్ణించిన ఆయన, బాధితుల కుటుంబాలకు, ప్రభుత్వానికి, భద్రతా దళాలకు ఇది తీరని లోటని అన్నారు. మరోవైపు, ఈ దాడి వెనుక లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) హస్తం ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. ఆసిఫ్ ఫూజీ, సులేమాన్ షా, అబు తలా అనే ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించారు. పాకిస్థానీయులైన వీరు స్థానికుల సహాయంతో, మిలిటరీ ఆయుధాలు, బాడీ కెమెరాలు, అధునాతన కమ్యూనికేషన్ పరికరాలు ఉపయోగించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లోని ముజఫరాబాద్, కరాచీలకు సంబంధించిన డిజిటల్ ఆధారాలు లభించడంతో సరిహద్దులకు ఆవలి వ్యక్తుల ప్రమేయంపై అనుమానాలు బలపడ్డాయి. సమీప అడవుల్లో దాక్కున్న ఉగ్రవాదుల కోసం హెలికాప్టర్లతో భారీ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## ఉగ్ర దాడిని ఖండించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 23)

జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా, ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఇదన్నారు. ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తెసుకోవాలని కోరారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ఇరిగేషన్ డిఈగా రాంబాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 23)

యర్రగొండపాలెం నియోజకవర్గం సబ్ డివిజన్ నీటి పారుదల శాఖలో యన్ రాంబాబు డిఈగా పదోన్నతి పై నూతనంగా మంగళవారం విధుల్లో చేరారు. రాష్ట్ర వర్క్ ఛార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య మాట్లాడుతూ రాంబాబు గతంలో రేపల్లెలో ఏఈగా పని చేసి, డిఈగా ప్రమోషన్ మీద ఈ మారుమూల ప్రాంతమునకు రావటం మేము హర్షిస్తున్నాము. వీరి రాకతో యర్రగొండపాలెం నియోజక వర్గం నీటి పారుదలతో సస్య శ్యామలంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్అండ్‌బి అధ్యక్షుడు యం సుబ్బయ్య, పుల్లల చెరువు ఏ ఈ శేఖర్, వెంకటేశ్వర రెడ్డి, యుడిసి మాచెర్ల ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ వంగూరి శ్రీను, బొమ్మలాపురం ఏఈ రామిరెడ్డి, యస్‌డి సిద్దయ్య, బెజవాడ గురవయ్య, తాళ్లూరి శివ, పలువురు రాజకీయ నాయకులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, రాంబాబును ఘనంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

## ఎస్ఎస్‌సీ ఫలితాలలో భాష్యం మార్కుల సునామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

పదో తరగతి 2025 ఫలితాలలో భాష్యం విద్యార్థులు 600కు 600 మార్కులు సాధించి రాష్ట్రంలో చరిత్ర సృష్టించినట్లు భాష్యం ప్రకాశం జిల్లా జడ్ఈఓ శ్రీకృష్ణ గణేష్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఫలితాలలో ఎస్ శాలిని సంహిత 600 మార్కులు గాను 598 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. అలాగే బి లాస్య ప్రియ, కే దియా, వి చైత్ర, నికితరెడ్డిలు 595 మార్కులు సాధించినట్లు తెలిపారు. 590 మార్కులకు పైగా 17 మంది విద్యార్థులు సాధించారని ఈ సందర్భంగా వివరించారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. బ్రాంచ్ ప్రిన్సిపల్, అకాడమిక్ టీం మెంబర్స్ పాల్గొన్నారు.



## హిందీలో నూరు శాతం ఉత్తీర్ణత ఉపాధ్యాయునికి సన్మానం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 23)

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో చదువుతున్న 30 మంది విద్యార్థులు హిందీ సబ్జెక్టులో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, పాఠశాల హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయినిరాలు వరలక్ష్మమ్మ మరియు పాఠశాల సిబ్బంది అభినందించి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. పిచ్చయ్య మాట్లాడుతూ తాను ఉద్యోగంలో చేరినప్పటి నుంచి హిందీ సబ్జెక్టులో విద్యార్థులు నూరు శాతం సాధిస్తున్నారన్నారు. పదో తరగతి పరీక్షల్లో మామిళ్ళ సమీరా 562 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, దొంత గీతా స్రవంతి 529 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, 527 మార్కులు సాధించి గుండ్రెడ్డి మాధురి తృతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయినిరాలు వరలక్ష్మమ్మ తెలిపారు. పాఠశాలకు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది మిఠాయిలు పంచి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

## పహల్‌గాం కావలివాసి దుర్మరణం

### పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు సంతాపం
### శోకసంద్రంలో సోమిశెట్టి కుటుంబ సభ్యులు
### నేడు పార్థీవ దేహం కావలికి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం
### నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగే అవకాశం



(షణ్ముఖ వెలుగు, కావలి, ఏప్రిల్ 23)

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్ర దాడిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు మృతి చెందిన విషయం తెలిసిందే. బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా చేస్తున్న మధుసూదన్ రావుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉద్యోగరీత్యా ఆయన బెంగుళూరులో స్థిరపడ్డారు. ఈ నేపథ్యంలో మధుసూదన్ రావు కుటుంబంతో కలిసి పహల్‌గాం యాత్రకు బయలుదేరారు. ఆయన కుటుంబం కొంతకాలంగా బెంగుళూరులో నివాసం ఉంటున్నారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఒక ప్రకటన విడుదల చేస్తూ వారి కుటుంబానికి అన్ని విధాల అండదండలు ప్రభుత్వం తరపున ఉంటాయని వారు ప్రకటించారు.



## పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య

### బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిజెపి యువ మోర్చ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జివి రెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 23)

జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని బిజెపి యువ మోర్చ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవి రెడ్డి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా బుధవారం అయన మార్కాపురంలో మాట్లాడుతూ 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

## ఇరిగేషన్ డిఈగా రాంబాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 23)

యర్రగొండపాలెం నియోజకవర్గం సబ్ డివిజన్ నీటి పారుదల శాఖలో యన్ రాంబాబు డిఈగా పదోన్నతి పై నూతనంగా మంగళవారం విధుల్లో చేరారు. రాష్ట్ర వర్క్ ఛార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య మాట్లాడుతూ రాంబాబు గతంలో రేపల్లెలో ఏఈగా పని చేసి, డిఈగా ప్రమోషన్ మీద ఈ మారుమూల ప్రాంతమునకు రావటం మేము హర్షిస్తున్నాము. వీరి రాకతో యర్రగొండపాలెం నియోజక వర్గం నీటి పారుదలతో సస్య శ్యామలంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్అండ్‌బి అధ్యక్షుడు యం సుబ్బయ్య, పుల్లల చెరువు ఏ ఈ శేఖర్, వెంకటేశ్వర రెడ్డి, యుడిసి మాచెర్ల ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ వంగూరి శ్రీను, బొమ్మలాపురం ఏఈ రామిరెడ్డి, యస్‌డి సిద్దయ్య, బెజవాడ గురవయ్య, తాళ్లూరి శివ, పలువురు రాజకీయ నాయకులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, రాంబాబును ఘనంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 24.04.24 గురువారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో
# పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు
### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన టిడిపి మాజీ ఎంపిపి ముప్పువరపు వీరయ్య చౌదరిని నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన ఘటనలో వారికి నివాళులర్పించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి (తరువాయి 4లో...)

## పదో తరగతి ఫలితాల్లో
# సత్తా చాటిన మాంటిసోరి

### 590 మార్కులతో పొదిలి టౌన్ టాపర్‌గా నిలిచిన రామ్ చరణ్
### అభినందనలు తెలిపిన కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు
### అట్టహాసంగా పట్టణంలో విజయోత్సవ ర్యాలీ








(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 23)

పొదిలి పట్టణంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి పులగొర్ల రామ్ చరణ్ అత్యుత్తమ ప్రతిభను చాటుతూ 600కి 590 మార్కులతో టౌన్ టాపర్‌గా అద్భుత విజయాన్ని నమోదు చేశారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఓ విద్యార్థి, తన కృషితో, ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో ఇలా వెలుగులోకి రావడం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోంది. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని మాంటిసోరి స్కూల్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమం మానవీయ హృదయాలను తాకింది. ఆ విద్యార్థి కష్టానికి గుర్తింపుగా స్కూల్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజలు కలిసి ఘనంగా సత్కరించారు.

కేక్ కట్ చేయడం, బోకేలు, శాలువాలు, గౌరవ వందనాలు, ఈ చిన్న పట్టణంలో సాధారణంగా కనిపించని ఆనంద వేడుకలన్నీ రామ్ చరణ్ విజయంతో పొదిలిలో కనిపించాయి. విద్యార్థి విజయంతో పాటు అతని తల్లిదండ్రుల ఆనందభాష్పాలు ఆ వేదికను మరింత హృద్యంగా మలిచాయి. "ఇది మా కొడుకు విజయం కాదు, మా కుటుంబం కల నిజం అయిన రోజు" అని పేర్కొన్న తండ్రి మాటలు పలువురిని ఆలోచింపజేశాయి. స్కూల్ కరస్పాండెంట్ యు శ్రీనివాసులు మాట్లాడుతూ రామ్ చరణ్ లాంటి విద్యార్థులు స్కూల్‌కు గర్వకారణం. అతని ప్రతిభకు తోడుగా, మా పాఠశాలలో విద్యార్థులపై చూపే శ్రద్ధ, నాణ్యమైన బోధన, విశ్లేషణాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం ఇవన్నీ కలసి ఈ ఫలితాన్ని తీసుకొచ్చాయి అన్నారు. విద్యలో విజయం ఒక్క వ్యక్తిగతం కాదు. అది సమిష్టిగా నిలిచే విజయ గాథ. ఈ సందర్భం దానికి బలమైన ఉదాహరణ. రామ్ చరణ్ విజయంలో తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల మార్గదర్శనం, పాఠశాల వాతావరణం, ప్రతి అంశం కీలక పాత్ర వహించింది. రామ్ చరణ్ మాట్లాడుతూ తన విజయం వెనక తన టీచర్లు, తన తల్లిదండ్రులు, తన స్నేహితుల ప్రోత్సాహం ఉంది. ఈ ఫలితం ఒక మొదటి అడుగు మాత్రమే. ఇంకా ఎత్తుల్లోకి వెళ్లాలని తన లక్ష్యం అన్నాడు. అతని మాటలు ప్రతి విద్యార్థికి, ప్రతి తల్లిదండ్రికి, ప్రతి గురువుకూ మార్గదర్శకంగా నిలుస్తాయి. పొదిలికి రామ్ చరణ్ రూపంలో ఒక రత్నం లభించింది. అతని పయనం ఇప్పుడు మొదలైంది. రాష్ట్ర స్థాయిలో, దేశ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో అతని ప్రతిభ మెరుస్తుందన్న నమ్మకంతో, అతనికి భవిష్యత్తులో అఖండ విజయాలు కలగాలని మనమంతా కోరుకుందాం! (తరువాయి 4లో...)

## 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అభినందనలు
### పేదల విద్యకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత
### రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

నేడు విడుదలైన 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన గురుకులాలు, ఎస్సి సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. 593 మార్కులు సాధించిన పెదపావని గురుకుల విద్యార్థిని కవితను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో 57 మంది విద్యార్థులు 575 కి పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించాం. గత 3 ఏళ్ల సగటుతో పోల్చితే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధిస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలి. పేదల విద్యకే కూటమి ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత ఇస్తోంది. మంత్రి లోకేశ్ విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పేదింటి బిడ్డలు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఒంగోలులో హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన హోం మంత్రి వంగలపూడి అనిత
### హత్య కేసులోనే నిందితులు ఎంతటి వారైనా కఠిన శిక్ష తప్పదు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

ఒంగోలులోని పద్మ టవర్స్ దగ్గర మంగళవారం రాత్రి సుమారు 7.35 గంటలకు హత్య జరిగిన నేర స్థలానికి ఆంధ్రప్రదేశ్ హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్వయంగా వెళ్లి, నేర స్థలాన్ని బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు. పరిస్థితులు చాలా బాధాకరంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర హెూమంత్రి మాట్లాడుతూ టీడీపీ మాజీ ఎంపిపి, సీనియర్ నేత ముప్పవరపు వీరయ్య చౌదరిని అతి దారుణంగా కిరాతకంగా చంపటం చాలా దురదృష్టకరమైన, బాధాకరమైన విషయమన్నారు. మంచి పేరు ఉన్న వ్యక్తి అని ఎటువంటి కారణాలతో చంపడం జరిగిందో కాని, సంఘటన జరిగిన ప్రదేశానికి జిల్లా ఎస్పీ వెను వెంటనే చేరుకున్నారన్నారు. 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయటం, ప్రతి బృందానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారులను నియమించటం జరిగిందన్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు, సాంకేతికతను ఉపయోగించి ముద్దా యిలను పట్టుకుని చట్ట ప్రకారం శిక్ష పడే విధంగా చేస్తా మన్నారు. వీరయ్య చౌదరి మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ జరిపి నిందితులను పట్టుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర హెూమంత్రి వెంట ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఏపి మారిటైంబోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు. (తరువాయి 4లో...)



# వీరయ్య చౌదరికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు









(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఏప్రిల్ 23)

ప్రకాశం జిల్లా ఒంగోలులో దారుణహత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి భౌతికకాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం నివాళులర్పించారు. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి వెళ్లిన చంద్రబాబు నాయుడు వీరయ్య చౌదరి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని, కరడుగట్టిన నేరస్తుల కంటే దారుణంగా హత్య చేశారని చంద్రబాబు నాయుడు అన్నారు. యాభై మూడు చోట్ల కత్తిపోట్లు ఉన్నాయంటే ఎలా చంపారో అర్థం చేసుకోవచ్చన్నారు. వీరయ్య చౌదరిని హతమార్చిన వారు భూమ్మీద ఉండేందుకు అనర్హులని అన్నారు. వారిని ఎట్టి పరిస్థితుల్లోనైనా పట్టుకుని తీరుతామని స్పష్టం చేశారు. వీరయ్య చౌదరి ఎంతో సమర్థుడైన నాయకుడని, పార్టీకి ఎన్నో సేవలు అందించారని చంద్రబాబు కొనియాడారు. వీరయ్యను చంపిన నిందితులను వదిలిపెట్టే ప్రశ్నే లేదని తేల్చి చెప్పారు. హంతకుల కోసం పన్నెండు బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. టీడీపీ అధికారంలో ఉండి కూడా ఇలాంటి ఘోరాలు జరుగుతుండడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు కాలగర్భంలో కలిసిపోతారని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వీరయ్య చౌదరి హత్య కేసు పై అన్ని విధాలుగా దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. వీరయ్యను దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామ నారాయణ రెడ్డి, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, వంగలపూడి అనిత, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, విజయ్ కుమార్, ఏలూరి సాంబ శివ రావు, ఎం ఎం కొండయ్య, ఇంటూరి నాగేశ్వరరావు, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, పర్యాటక శాఖ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, వై పాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, టీడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. (తరువాయి 4లో...)

## పదో తరగతి ఫలితాల్లో శ్రీసాయి హైస్కూల్ ప్రభంజనం కరెస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)**
10వ తరగతి ఫలితాల్లో శ్రీసాయి హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ స్థానంలో ఎస్డీ సుహానా 584 మార్కులు, నందాల ప్రేమ్ కుమార్ 582 , మరాపు శివసాహిత్ 582 , కూనం సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి 582, సూరిన జై సూర్య రెడ్డి 581, బత్తిన సాయి హర్షిత 581, పచ్చిపాల వెంకట సాయి పవన్ 581 మార్కులతో పాటు 550 మార్కులు పైన 14 మంది విద్యార్థులు,500 మార్కుల పైన 48 మంది విద్యార్థులు సాధించిన విద్యాసంస్థ శ్రీ సాయి హైస్కూల్. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ , ప్రిన్సిపల్ మౌనిక శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)**
జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రచురణ కాపీ రైట్స్ ప్రోత్సహించేందుకు షేక్స్పియర్ వంటి సాహితీ దిగ్గజాలను స్మరించుకోవడానికి ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవంగా యునెస్కో 1995లో ప్రతిపాదించిందని, నాటి నుంచి ఆనవాయితీగా జరుపుకుంటున్నామని, మొదటి ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని 1995 ఏప్రిల్ 23న జరుపుకున్నారని, ఆయుధంతో శత్రువును గెలవచ్చు,ఆలోచనతో మనసును గెలవచ్చు, అనుభవంతో ఆశయాన్ని గెలవచ్చు, కానీ పుస్తకంతో ప్రపంచాన్నే గెలవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది జి శాంసన్, టి కృష్ణవేణి, పి ఇమ్మానుయేలు, యం శివ కుమారి, వై మృదుల్ కుమార్, గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)**
ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరిచారు. 575 మార్కులతో తేజస్విని, 568 మార్కులతో కాజోల్ లక్ష్మీ అగర్వాల్ రెండో స్థానం, 557 మార్కులతో సంధ్యారాణి మూడో స్థానంతో పాటు మొత్తం ఏడుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. పాఠశాల నుంచి 59 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 48 మంది ఉత్తీర్ణులయ్యారు. శాతం 81.36 గా ఉంది. ఆంగ్లంలో 100% ఉత్తీర్ణత సాధించడం విశేషం. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆది శేషయ్య, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## పది ఫలితాల్లో గౌతమి విజయకేతనం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)**
పదో తరగతి 2025 ఫలితాలలో స్థానిక గోపాల్ నగరంలోని గౌతమి స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయ కేతనం ఎగరవేసినట్లు స్కూల్ కరస్పాండెంట్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ముత్తంశెట్టి సాత్విక 600 మాత్రమే 596 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ గా నిలిచారని తెలిపారు. అలాగే ఎస్.కె ఫరాన్ అజ్మల్ 593 మార్కులు సాధించాలన్నారు. 550 కు పైగా మార్కులను 15 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యాసంస్థ గౌతమి హై స్కూల్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

# పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన మాంటిసోరి

















## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు





## ఒంగోలులో హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన హోం మంత్రి వంగలపూడి అనిత









## జనసేన మూడు రోజుల సంతాప దినాలు జెండాల అవనతం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఏప్రిల్ 23)**
జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘోర ఉగ్రవాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచకంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు సంతాప దినాలను జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇందులో భాగంగా పార్టీ జెండాను 3 రోజులు హాఫ్-మాస్ట్ (సగం కిందకు దించడం) చేసి ఉంచాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టాలని జనసేన ఒక ప్రకటనలో తెలిపింది. 'పౌర సమాజంలో ఉగ్రవాదానికి చోటు లేదు. అందరూ కలిసికట్టుగా మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేయాలి" అని పవన్ కల్యాణ్ ఆ ప్రకటనలో తెలిపారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అమానవీయమని, ఎంతమాత్రం సహించరాదని అన్నారు. శాంతికి జనసేన కట్టుబడి ఉందని, ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన ప్రజలు, బాధిత కుటుంబాలకు "మానవహారం"గా ఏర్పడి సంఘీభావం తెలపాలని ఆ ప్రకటనలో పవన్ కల్యాణ్ కోరారు.

**తీవ్రంగా కలిచి వేసింది :** పహల్గాం ఉగ్రదాడి తమను తీవ్రంగా కలిచివేసిందని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నని పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఉగ్రవాద దుశ్చర్యలతో ప్రాణాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇరువురి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం భరోసా నిలుస్తుందని చెప్పారు. భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని, అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

## సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రభంజనం

కరస్పాండెంట్ కె వి వర్గీస్










**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)**
మండలంలో పదవ తరగతి ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రభంజనం 100% విజయంతో ఎల్లప్పుడూ చరిత్ర సృష్టిస్తూ దూసుకెళ్తున్న మండలంలోని ఏకైక విద్య సంస్థ సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఉలవపాడు అని కరస్పాండెంట్ కె.వి వర్గీస్ తెలిపారు. మండలంలో ప్రథమ స్థానం సిహెచ్. వెంకటరామిరెడ్డి,- 592 మార్కులు, మండలంలో రెండో స్థానం కె. భవ్య శ్రీ 585 మార్కులు, మండలంలో మూడో స్థానం కె. పూజిత నాగశ్రీ 584 మార్కులు సాధించారు. 33 మంది విద్యార్థులు 550 పైన మార్కులు సాధించిన ఏకైక విద్య సంస్థ సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ కెవీ వర్గీస్ అభినందనలు తెలియజేశారు.

# డిగ్రీ ఫలితాలలో శ్రీ హర్షిణి యూనివర్సిటీ ఫస్ట్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)**

ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో మొదటి సెమిస్టర్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. అందులో శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి విజయ ఢంకా మోగించారు. బిసిఏ విభాగంలో కే సంధ్య 8.88 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, వి కృష్ణ లాస్య 8.82 పాయింట్లతో రెండవ స్థానం, సిహెచ్ అశ్విని 8.60 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బిఎస్సి కంప్యూటర్స్ విభాగంలో ఎస్ అమూల్య 8.75 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. డి ఉదయ్ కౌశిక్ 8.64 పాయింట్లతో రెండవ స్థానం, డి విక్టోరియా 8.61 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీకాం కంప్యూటర్స్ విభాగంలో డి మానస 8.67 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, డి దివ్య 8.30 పాయింట్లతో రెండవ స్థానం, డి వైష్ణవి 8.28 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ ఆక్వా కల్చర్ విభాగంలో కే లావణ్య 7.88 పాయింట్లతో మొదటి స్థానం, ఎన్ నాగమణి 7.21 పాయింట్లు రెండవ స్థానం, పి ధనుష్ 7.14 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో జి లేఖన 8.08 పాయింట్లతో మొదటి స్థానం, జి నిత్య 7.90 పాయింట్లతో రెండవ స్థానం,ఏ వెంకట జ్యోతి 7.16 గ్రేడ్ పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బి బి ఏ విభాగంలో కే వెంకటలక్ష్మి 7.70 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, వై స్పందన 7.14 పాయింట్లతో రెండవ స్థానం, ఎం మోహన మహతి 7.10 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ జువాలజీ విభాగంలో బి రామాంజనేయులు 8.53 లతో మొదటి స్థానం, పి శ్రీలక్ష్మి 8.48 పాయింట్లతో రెండవ స్థానం, బి మోజేష్ 8.46 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో వి ప్రవళిక 8.50 పాయింట్లతో మొదటి స్థానం, ఎం మందిరా రెడ్డి 8.21 పాయింట్లతో రెండవ స్థానం, పి హర్షిని 8.09 గ్రేడ్ పాయింట్లలో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ బోటనీ విభాగంలో ఆర్ లక్ష్మీ గంగోత్రి 8.27 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, ఎం కృప 7.88 పాయింట్లతో రెండవ స్థానం, కే జయలక్ష్మి 7.32 లతో మూడవ స్థానం సాధించారు. బిఏ విభాగంలో బి అభిషేక్ 7.97 పాయింట్లతో మొదటి స్థానం, కే ఇందు 7.72 పాయింట్లు రెండవ స్థానం, కె జోసెఫ్ రత్నకుమార్ 7.55 లతో మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ గోరంట్ల రవికుమార్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని మరియు క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత , డీన్ దాది ఆంజనేయులు గారు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధిరీష్ , ప్రతాప్, శంకర్ , ఇతర అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బోర్డు స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు





**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 23)**

స్థానిక బోర్డు స్కూల్లో బుధవారం పాఠశాల వార్షికోత్సవాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈవోలు బి.మాల్యాద్రి,టి.శ్రీనివాసులు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలపై తల్లిదండ్రులతో చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని, తల్లికి వందనం, విద్యార్థి మిత్ర,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తదితర అత్యున్నత విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే లభ్యమవుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్నాయంటూ, పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు చేసిన కృషిని ప్రశంసించారు. అంగన్వాడీ కేంద్రంలో పీపీ-2 పూర్తి చేసిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని,పాఠశాలల్లో డ్రాప్ ఔట్ లేకుండా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలో ప్రతిభ గల విద్యార్థులకు,ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం బారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకన్నారు. విద్యార్థులు నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ నాయబ్ రసూల్,సిఆర్పీలు,ఎంఐఎస్ కోఆర్డినేటర్ చిన్ని.పద్మావతీదేవి, వై.శేఖర్,ఉపాధ్యాయులు,ఖుర్షీద్ తమీన్,రహమత్, ఫిజియోథెరపి డాక్టర్. సంధ్యారాణి, ఐఈఆర్పీలు. అరుణ్ కుమార్,ఈశ్వరి,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య

### బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కనిగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు పెరమన విజయ్ కుమార్ చారి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 23)**

జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని కనిగిరి నియోజకవర్గ బిజెపి నాయకులు పెరమన విజయ్ కుమార్ చారి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం అయన పామూరులో మాట్లాడుతూ 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు. త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా , జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

## గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 23)**

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగ నగర్ ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరవ తరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం కింద గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, కెఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఐదో తరగతి విద్యార్థులంతా రాబోయే విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో చేరి విద్యను కొనసాగించాలని తెలిపారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్,చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బంగారు బాల్యం,బడికిపోదాం రా కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించి,తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడి,ఈడు పిల్లలందరూ బడిలో ఉండేవిధంగా, డ్రాపౌట్ లేకుండా చూడటానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు దీవెన,ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, షహనాజ్, విద్యా కమిటి చైర్మన్ షేక్ కాసులు, బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్,అంగన్వాడీ టీచర్ షేక్ చాషీద్ బేగం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







## వేసవిలో మట్టి నమూనాలు వాటి ప్రాముఖ్యత

### వ్యవసాయ అధికారిణి బి. తిరుమల జ్యోతి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)**

మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో బుధవారం రైతులకు వేసవిలో మట్టి నమూనాలు వాటి ప్రాముఖ్యత , పండ్ల తోటల్లో పచ్చి రొట్ట ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖలో 50% రాయితీపై జనము, జీలుగా, పిల్లి పెసర 50% రాయితీలో రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కావలసినవారు రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి డబ్బులు చెల్లించిన యెడల విత్తనాలు తెప్పించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని బి తిరుమలజ్యోతి తెలియజేశారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాలలో జడ్పీ హైస్కూల్ విద్యార్థినుల ప్రతిభ

### స్వీట్లు తినిపించి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎంఈవో ఈవీ రంగయ్య

**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఏప్రిల్ 23)**

మద్రిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కుల సాధించిన గురిజాల పల్లవి 573,గురిజాల దీపిక 568,సిహెచ్ అర్చన 565 మార్కులు సాధించిన విద్యార్థినిలను మండల విద్యాశాఖ అధికారి ఇ.వి రంగయ్య,మద్రిపూడి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రెబ్బ వెంకటేశ్వర్లు,విద్య కమిటీ చైర్మన్ ఉప్పు సాయిబాబు, వైస్ చైర్మన్ గురిజాల రోజ్ మేరీ లు అభినందించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మూడు మండలాల్లో టాపర్‌గా కవిత



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 23)**

కంభం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యారిని కె.కవితకు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 581/600మార్కులు సాధించి అర్ధవీడు, బేస్తవారిపేట, కంభం మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో టాపర్‌గా నిలిచింది. తన కుమార్తె మూడు మండలాల్లో టాపర్‌గా నిలిచినందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థిని కె కవిత తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## పదో తరగతి ఫలితాల్లో మాంటిస్సోరి ప్రతిభ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)**

ఒంగోలు మాంటిస్సోరి హై స్కూల్ నందు పదో తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయి ర్యాంకులను మాంటిస్సోరి విద్యార్థులు సాధించారు. గొల్లపూడి విఎస్ ఎస్ జయంత్ శర్మ 597 మార్కులతో పట్టణ ప్రథమ స్థానంలో నిలిచాడు. మద్దులూరి వెన్నెల రేణుక 593 మార్కులతో ద్వితీయ స్థానంలో, గుడిపూడి నిఖిల్ సాయి 592 మార్కులతో తృతీయ స్థానంలో, కొల్లిపల్లి హాసిని వనజవల్లి 591 మార్కులతో నాలుగో స్థానంలో, ఉప్పలపాటి లక్ష్మీ కార్తికేయ, షేక్ మలిహ ఫాతిమా, కోలా జయ శ్రీ సాయి చంద్ర 590 మార్కులతో ఐదవ స్థానంలో నిలిచారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థి ,విద్యార్థులను పాఠశాల చైర్మన్ ప్రకాష్ బాబు కరస్పాండెంట్ శబరినాద్ , ప్రిన్సిపాల్ నురుద్దీన్ , నరేష్ అభినందించారు. పరీక్షకు హాజరైన 194 మంది విద్యార్థులలో 590 మార్కులకు పైగా ఏడుగురు, 580 పైగా 14 మంది, 540 కు పైగా 85 మంది 500 పైగా 134 మంది ఉత్తీర్ణులయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ నురుద్దీన్ తెలియజేశారు. తెలుగు లో ఐదుగురు, హిందీలో ముగ్గురు, గణితంలో 11 మంది, సైన్స్ లో ఎనిమిది, సోషల్ లో 9 మందికి వందకు వంద మార్కులు వచ్చాయి అలాగే ఇంగ్లీష్ నందు 99 మార్కులు సాధించిన వారు నలుగురు. ఈ విజయానికి దోహదపడిన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని తల్లిదండ్రులను మరియు విద్యార్థులను పాఠశాల చైర్మన్ ప్రకాష్ బాబు అభినందించారు.

## ఉత్తమ మార్కులు సాధించిన డ్రీమ్స్ ఒలంపియాడ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఒంగోలులోని డ్రీమ్స్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఎన్ సాయి కీర్తన అనే విద్యార్థి 600 మార్కులకు 594 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలవగా బి.లోషిని 593 మార్కులు,షేక్. షమ్మ 590 మార్కులు పొందారు, ఈ సందర్భంగా పాఠశాల నందు బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ ఆనందోత్సవాలతో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ ,విద్యార్థులు విజయోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ యువిఎస్ లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు వెలువడిన ఎస్ఎస్సి ఫలితాలలో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆనంద వ్యక్తం చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థులలో ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. 590 పైగా ముగ్గురు విద్యార్థులు ఉత్తమ మార్పులు సాధించగా అనేకమంది విద్యార్థులు 500 పైగ మార్కులు పొందారని తెలిపారు. విలువలతో కూడిన ఆధునిక విద్యను అందించడమే లక్ష్యంగా డ్రీమ్స్ ఒలంపియాడ్ స్కూల్ పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఇంతటి ఉత్తమ ఫలితాలకు కారకులైన విద్యార్థినీ,విద్యార్థులను వారి తల్లిదండ్రులను అధ్యాపక, అధ్యాపక ఇతర సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

# తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ప్రకాశం పోలీసులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

ఒంగోలు అన్నవరప్పాడు శ్రీ సూర్య విద్యానికేతన్ నందు 3వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు షేక్ ఇస్మాయిల్, కొంపల్లి సాల బిల్వనాథ్, అప్పాడిపాడు లు మంగళవారం మధ్యాహ్నం స్కూల్ గేట్ నుండి వెళ్లిపోయి కనిపించలేదు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన పోలీసులు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ఆదేశాలతో ఒంగోలు టు టౌన్ ఇన్స్పెక్టర్ యం శ్రీనివాసరావు వారి సిబ్బంది వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా, గంట వ్యవధిలోపలే తప్పిపోయి పిల్లలు అగ్రహారం రైల్వే గేటు వద్ద వారిని కనుగొని, సూర్య స్కూల్ వద్దకు తీసుకుని వచ్చి టూ టౌన్ ఇన్స్పెక్టర్ స్కూలు ప్రిన్సిపాల్ సమక్షంలో వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తప్పిపోయిన తమ పిల్లలను తిరిగి క్షేమంగా వారి వద్దకు చేర్చినందుకు పిల్లలు తల్లిదండ్రులు, స్కూలు యాజమాన్యం ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తప్పిపోయిన పిల్లలను కేవలం గంట వ్యవధిలోనే తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉర్దూ ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం





(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 23)

అజాతశత్రువుగా,అందరి అభిమానిగా గుర్తింపు పొందిన ఉర్దూ ఉపాధ్యాయుడు హబీబుర్ రెహమాన్ మండలంలోని తురిమెళ్ళ ప్రాథమికోన్నత పాఠశాలలో 8 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం బుధవారం ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు రెహమాన్ విద్యార్థులకు స్టీల్ బాక్సులు మిఠాయిలను, పాఠశాలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.రంగనాయకులు,ఉపాధ్యాయులు, సిద్దిక్, కరిముల్లా, శ్రీనివాసులు,ప్రేమలీల తదితరులు పాల్గొన్నారు.

# రుణాల మంజూరుకు దరఖాస్తులు ఎంపీడీవో ఎన్ విజయ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)

మండలంలో రాష్ట్ర ప్రభుత్వం 29 యూనిట్స్ రుణాలు షెడ్యూల్ కులాల వారికి మంజూరు చేసి ఉన్నారు. అవి మండల పరిధిలోని వివిధ బ్యాంకులకు కేటాయించబడుతుందని బుధవారం ఓ ప్రకటనలో ఎంపిడిఓ న్ విజయ తెలిపారు. ఈ రుణాలకు దరఖాస్తు చేసుకునే వారు షెడ్యూల్ కులములకు చెందిన వారై స్థానికులై ఉండాలన్నారు. వయసు 21 సంవత్సరంలకు పైబడి 50 సంవత్సరాల లోబడి ఉండవలెనన్నారు. ఆధార్ కార్డు ,రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులు మే నెల 10వ తేదీ చివరి తేదీగా పేర్కొన్నారు. అర్హత కలిగి, రుణంకు దరఖాస్తు చేయువారు సంబంధిత సచివాలయ సంక్షేమ, విద్య సహాయకుల వారిని సంప్రదించి చివరి తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

# మహమ్మదాపురం విద్యార్థుల జయ కేతనం







(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఏప్రిల్ 23)

మండలంలోని మహమ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 2025 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. మండల స్థాయిలో మొదటి ఐదు స్థానాలను కైవసం చేసుకున్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు 59 మంది, ఉత్తీర్ణత సాధించిన వారు 58 మంది. మండల ప్రథమ స్థానం పిన్నిక నాగరాజు 582 మార్కులు, ద్వితీయ స్థానం ముక్కు చరితా రెడ్డి 577 మార్కులు, తృతీయ స్థానం నలగాటి శివ శంకర్ 571 మార్కులు సాధించారు. 500 పైగా మార్కులు 16 మంది విద్యార్థులు పొంది ఉన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ , విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కొండయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు మిఠాయిలు పంచి విద్యార్థులను అభినందించారు. వారు ఇలాగే చక్కగా చదివి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆశించారు.

# పది ఫలితాల్లో విపిఆర్ విద్య ప్రభంజనం

**నిరుపేద విద్యార్థిని గాయత్రికి 587 మార్కులు**

**100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు**







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 23)

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మానసపుత్రిక, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నడుస్తున్న విపిఆర్ విద్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో పి. గాయత్రి అనే విద్యార్థిని 600కు 587 మార్కులు సాధించి టాప్‌లో నిలిచింది. తర్వాత వి.వైష్ణవి 584 మార్కులు, వి.వర్ష 581 మార్కులు సాధించారు. పదో తరగతిలో ఫలితాల్లో మొత్తం 29 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 29 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో 27 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించడం విశేషం. నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను అందించేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కనుపర్తిపాడులో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016లో 'వి.పి.ఆర్ విద్య' పాఠశాల ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ వస్తున్నారు. పాఠశాలలో చదివే నిరుపేద పిల్లలకు అన్నీ ఉచితంగానే అందిస్తున్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి స్కూల్ యూనిఫాం, పుస్తకాలు, షూస్, బ్యాగ్స్, ఇతర వస్తువులు అన్నీ ఉచితంగానే ఇస్తారు. పరిశుభ్రమైన వాతావరణంలో వండిన పోషకాలు కలిసిన భోజనాన్ని పిల్లలకు మధ్యాహ్నం ఉచితంగా పెడతారు. అలాగే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరును పిల్లలకు సమకూరుస్తున్నారు.

# ఉగ్ర దాడిలో కావలి వాసి మృతి

**కావలికి రేపు పార్థివ దేహం తరలింపు**

**మృతి పట్ల పార్టీలకతీతంగా పలువురు సంతాపం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు**

**నేడు రాష్ట్ర హోం మంత్రి కావలికి రాక**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 23)

జమ్మూ కాశ్మీర్‌లో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలివాసి మధుసూదన్ చనిపోయిన విషయం తెలిసిందే. ఈయన బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు కావలిలో వాళ్ల కుటుంబీకులు తెలిపారు. కుటుంబంతో కలిసి కాశ్మీర్ టూర్ వెలగా అక్కడ ఆయన మరణించడం జరిగింది. విషయం తెలియడంతో వాళ్ల కుటుంబ సభ్యులు కావలిలో కన్నీట పర్వతమయ్యారు. ఆయన మృతదేహాన్ని రేపు కావలికి తీసుకొచ్చేందుకు జిల్లా అధికారులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

**జమ్ములో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

జమ్మూ కాశ్మీర్లో మంగళవారం టూరిస్టులపై ఉగ్రదాడులు దాడికి తెగబడిన విషయం తెలిసిందే. దీనిపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పందించారు. ట్రెకింగ్‌కు వెళ్లిన పర్యాటకులపై కాల్పులు జరపడం ఘోరమన్నారు. సరిహద్దుల్లో ఈ చర్యలపై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**కావలి వాసి మృతి పై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి**

ఉగ్ర దాడిలో కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విచారం వ్యక్తం చేశారు. మధుసూదన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప వ్యక్తం చేశారు. ఆయన మృతి చెందడం బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఉగ్ర దాడిలో మృతి చెందిన మధుసూదన్‌కి సంతాపం వ్యక్తం చేశారు ఆదాల. కావలి వాసి మధుసూదన్ ఉగ్రవాదుల దాడిలో మృతి చెందడం చాలా బాధాకరమని మాజీ పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి వైసీపీ పార్టీ అండగా ఉంటుందని ఆయన ప్రకటనలో వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మొదటి స్థానంలో శ్రీ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థి కె బాల ధనుష్

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 23)

బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాలలో మండలంలోని శ్రీ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థి కే బాలధనుష్‌కు 600కు 589 మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానంలో నిలిచారు. 42 మంది



విద్యార్థులకు గాను 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.అలాగే శుభోదయం స్కూల్ విద్యార్థి బి.వి యశ్వంత్ కుమార్ రెడ్డి 586 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. 47 మంది విద్యార్థులకు 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ముండ్లమూరి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 మంది విద్యార్థులకు గాను 27 మంది ఉత్తీర్ణులైనారు. తన్నీరు గాయత్రి 582 మార్కులు సాధించి మూడో స్థానం నిలిచారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 43 మంది విద్యార్థులకు గాను ఎంత 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.పి వెంకట రమ్య 577 మార్కులు పొందారు. కేజీబీవీ పాఠశాల 37 మంది విద్యార్థిని గాను 36 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు.ఎస్ మల్లిక 576 మార్కులు పొందారు. చెన్నుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 31 మంది విద్యార్థులకు గాను 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పారాబత్తిని వినయ్ 565 మార్కులు పొందారు. ఇప్పగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 56 మంది విద్యార్థులకు 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. డి వి ఎం లక్ష్మి 561 మార్కులు సాధించారు. చెరువుకొమ్ముపాలెం 48 మంది విద్యార్థులకు గాను 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బత్తుల గణేష్‌కు 548 మార్కులు పొందారు. స్థానిక ఆశ్రమ పాఠశాల నందు 10మంది విద్యార్థులకు గాను 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. డి.గణేష్‌కు 541 మార్కులు పొందారు. ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మంది విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థుల ఉత్తీర్ణత సాధించారు. పి.స్మైలీ 509 మార్కుల పొందారు. మండలంలో368 విద్యార్థులు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తే 343 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

# తీగలేరు కాలువను చిన్నకండ్లేరుకు చేర్చేందుకు ప్రభుత్వం సహకరించాలి

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 23)



పుల్లలచెరువు చిన్న కండ్లేరుకు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా సహకరించాలని సిపిఐ మండల కార్యదర్శి గురునాథం పోస్ట్ కార్డు ఉద్యమం పుల్లల చెరువు మండలం వెంకరెడ్డిరెడ్డీపల్లె గ్రామంలో చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పుల్లలచెరువు ,తీగలేరు కాలువను పుల్లల చెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు విస్తరించి, నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని, సాగు, తాగునీరు కోసం కరువు కోరలు నుండి మండల ప్రజలను విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకాశం జిల్లాలో పుల్లలచెరువు మండలాన్ని అధికారంలో ఉన్న పార్టీలు పట్టించుకోకపోవడంతో, ఇటు తాగు,సాగునీరు లేక పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు.ప్రాజెక్టు నుంచి వస్తున్న టి5 ఛానల్ యర్రగొండపాలెం వరకు వచ్చి ఆగిపోయిన నేపథ్యంలో దానిని పుల్లలచెరువు మండలం చిన్న కండ్లేరు వరకు పొడిగించాలని అనేక ఆందోళనలు జరిగాయని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ లోకేష్ చొరవతో అధికారులు మండలంలో సర్వే జరపి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారని ఆయన అన్నారు. ఆ నివేదిక ప్రకారం పుల్లల చెరువు మండలంలో ఉన్న చిన్న కండ్లేరుకు పూర్తి చెయ్యాలని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి అధికారంలో ఉన్నా ఈ అంశాన్ని పట్టించుకున్న నాథుడు లేదని, ఆయన విమర్శించారు.యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఎరీక్షన్ బాబు చిన్న కాండ్లేరుకు అవసరమైన నిధులను సేకరించి పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు.రైతులు ఉద్యమించి సాధించుకోకపోతే పూర్తిగా ఎడారిగా మారి ప్రమాదం ఉందన్నారు. చిన్న కండ్లేరు సాధించే వరకు ఉద్యమాల ఆపమని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట జానకి రఘు,గోపవరపు వెంకట గురునాథం,కుందూరు కోటిరెడ్డి,శివరెడ్డి గ్రామ ప్రజలు రైతులు పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు, నమూనా సేకరణ ప్రయోజనాలపై శిక్షణ





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 23)

మండలంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు , రైతులకు భూసార పరీక్షలు - నమూనా సేకరణ, ప్రయోజనాలు గురించి శిక్షణ ఇచ్చారు. ఈ ట్రైనింగ్ లో మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి మాట్లాడుతూ భూమి యొక్క సారాన్ని పరీక్షించి తెలుసుకోనే పద్ధతిని భూసార పరీక్ష అంటారు. భూమి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందిస్తూ మొక్క పెరుగుదలకు, దిగుబడిని అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. రైతు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన నేలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుంది. వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చు. దీని ద్వారా పంటపై పెట్టే పెట్టుబడి తగ్గటమే కాక మంచి దిగుబడుల వలన మంచి ఆదాయం పొందవచ్చు. వంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందించటం వలన నేల: వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్ తరాలకు పంట పండించడానికి అనుకూలమైన మంచి నేలను అందించగలు గుతాము. నేలలోని కొంత మట్టిని సేకరించి రసాయన పద్ధతుల ద్వారా లేదా ఇతర విశ్లేషణ పద్ధతుల ద్వారా పరీక్షించటం వలన నేలలో మొక్కకు కావాల్సిన పోషక పదార్థాలు ఏవి పాల్లలో ఉన్నాయో తెలుకోవచ్చు. నేలలో ఉన్న సత్రజని, భాస్వరం, పొటాషియం మొదలైన పోషక పదార్థాలను మొక్కలు సేకరించటం వలన భూసారం తగ్గుతూ ఉంటుంది. అందువలన పంటను వేసే ముందే మట్టి నమూనా పరీక్షించటం ద్వారా ఆ నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని పంట వేసినప్పుడు తగ్గిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందిస్తే సరిపోతుంది.

**ప్రయోజనాలు :** మట్టి పరీక్షలో ఆమ్ల, క్షార సూచిక లవణాల స్థాయి, సేంద్రియ కర్బనం, లభ్యభాస్వరం, లభ్య పోటాషియం మొదలైనవి ఏ నిష్పత్తిలో ఉన్నాయో తెలుసుకోవటం వలన నాటిన పైరుకు వయసును బట్టి, కాలాన్ని బట్టి అవసరమైన ఎరువులను సరైన పాళ్లలో అందించవచ్చు. ఈ పరీక్షల వలన ఆమ్లగుణం ఉన్న నేలలను సున్నంతో, క్షారగుణం ఉన్న నేలలను జిప్సంతో బాగుచేసుకోవచ్చు.

**పొలం నుంచి మట్టి నమూనా సేకరణ**

మట్టి నమూనాను భూమి విస్తీర్ణాన్నిబట్టి, వాలును బట్టి, రంగును బట్టి అవసరమయినని నమూనాలను సేకరించవలసి ఉంటుంది. ఒకటి నుంచి ఐదు ఎకరాల భూమిని ప్రామాణికంగా తీసుకొని భూమిలో పలుచోట్ల ఉన్న మార్పులను బట్టి మట్టి నమూనాలను సేకరించాలి.

**భూసార వివరాలు**

నేల మానవునికి ప్రకృతి సిద్ధంగా లభించిన గొప్ప సంపద. పంటలకు కావాల్సిన అన్ని పోషకాలు కొంత పరిమాణంలో నేలలో సహజంగా వుంటాయి. అయితే వీటిలో ఎంతో వ్యత్యాసాలు ఉండే అవకాశం ఉంది. నేలలో పోషకాలు ఎంత లభ్యమవుతున్నాయో. వేయదలచిన పైరుకు ఎంత అవసరమో నిర్ధారించి ఎరువులు వాడాలి. భూసారాన్ని పరీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భూసార పరీక్షల ముఖ్య ఉద్దేశ్యము: నేలలో సహజంగా వున్న పోషకాల స్థాయిని తెల్పుకొని, వేయబోవు పంటలకు ఎరువుల మోతాదులను నిర్ణయించుటకు చౌడు, ఆమ్ల గుణాల స్థాయిని నిర్ధారించి సంచేయుటకు, తద్వారా అధిక దిగుబడులు సాధించడానికి.

**భూసార నమూనాల సేకరణ**

పొలమంతా ఒకే రకంగా వున్నప్పుడు 5 ఎకరాల విస్తీర్ణానికి ఒక్క నమూనా చొప్పున తీయాలి.మట్టి నమూనా తీయదల్సిన పొలంలో 10 నుండి 12 చోట్ల మట్టి సేకరించాలి. మట్టి నమూనా తీయదల్సిన చోట నేలపై వున్న గడ్డి, చెత్త, కలుపు మొదలగు వాటిని తీసివేయాలి. పార ఉపయోగించి "వి" ఆకారంలో 6-8 అంగుళాలు (15 సెం.మీ.) అంటే నాగటి చాలంతా గుంత తీయాలి. పై నుంచి దిగువ వరకు ఒకే మందంలో పలచని పొరవచ్చే విధంగా మట్టిని తీయాలి. ఇలా అన్ని చోట్ల నుండి సేకరించిన మట్టిని గోనెపట్టా, పాలిదీన్ పట్టా లేదా గట్లమీద వేసే మట్టి గడ్డలు చిదిమి బాగా కలిపి చతుర్థ ప్రాకారంగా పరచి నాలుగు సమ భాగాలుగా విభజించాలి. ఎదురు, ఎదురుగా ఉన్న 2 భాగాల మట్టిని తీసుకొని మిగిలిన మట్టిని తీసివేయాలి. మరల నాలుగు భాగాలుగా చేయాలి. ఈ విధంగా అరకిలో మట్టి నమూనా మిగిలే వరకు చెయ్యాలి. పండ్ల తోటలు వేయదలచిన పొలంలో చదునుగా ఉన్న ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని అందులో 3 అడుగుల గొయ్యితీసి ప్రతి అడుగుపై నుండి క్రిందికి ఒక్క మట్టి నమూనా చొప్పున సేకరించి వివరాలతో పరీక్షా కేంద్రానికి పంపాలి. నమూనాను శుభ్రమైన గుడ్డ సంచిలో గాని, ప్లాస్టిక్ సంచిలో గాని నింపాలి. సంచి లోపల రైతు పేరు, తండ్రి పేరు, గ్రామం, సర్వే నంబరు, వేయదలచిన పంట మొదలగు వివరాలతో మట్టి నమూనాను దగ్గరలో వున్న భూసార పరీక్ష కేంద్రానికి పంపించాలి.

మట్టి నమూనా సేకరించటంలో మెళకువలు

చెట్ల కింద, గట్ల పక్కన, కంచెల వద్ద, కాలిబాటలో నమూనాలు జాతీయకూడదు. బాగా సారవంతమైన చోట్ల, మరీ నిస్సారవంతమైన చోట్ల మట్టిని కలిపి తీయకూడదు. సమస్యాత్మక భూముల్లో సమూనాలు విడిగా తీయాలి. రసాయన ఎరువులు వేసిన 45 రోజుల లోపు నమూనాలు తీయకూడదు. నమూనా తీసేటప్పుడు. నేలపై నున్న ఆకులు చెత్తాచెదారము తీసివేయాలి. నీరు నిలిచి బురదగా వున్న నేల నుండి నమూనా తీయకూడదు. తప్పని సరిగా తీయవలసి వచ్చినప్పుడు నీడన అరబెట్టి పరీక్షా కేంద్రానికి పంపించాలి. మెట్ట/ఆరుతడి సేద్యంలో పైరు పెరుగుతున్న సమయంలో నమూనా తీయవలసినపుడు వరుసల మధ్య నుండి నమూనా సేకరించాలి. చౌడు భూముల్లో 0-15 సెం.మీ., 15-30 సెం.మీ. లోతులో రెండు నమూనాలు తీయాలి.

## సోలార్, భారత్ పెట్రోలియం పరిశ్రమలకు భూ సేకరణపై ఖండన

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 23)


మండల పరిధిలోని కరేడు గ్రామంలో పోలేరమ్మ రాళ్ల వద్ద బుధవారం 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోలార్ పరిశ్రమకు, భారత్ పెట్రోలియం పరిశ్రమలకు భూ సేకరణ చేస్తున్న చర్యలను ఖండిస్తు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చాప కింద నీరు లాగా గత నెల 25వ తేదీన 43 జీవోను విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. సోమశిల నుంచి నీటిని కేటాయిస్తూ జీవో జారీ చేయడం జరిగిందని, అది ఎంతవరకు న్యాయమని శ్రీనివాసులు ప్రశ్నించారు. తొలుత నోటిఫికేషన్ ఇవ్వాలి గ్రామసభ జరపాలి, అనంతరం జీవో జారీ చేయాలి తప్ప ఈ విధంగా చేయటం ఏమిటని




ప్రశ్నించారు. పరిశ్రమలకు 500 ఎకరాలు అయితే ఎక్కువ కానీ వేల ఎకరాలను పరిశ్రమలకు కేటాయించటం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. పరిశ్రమల వారికి వేల ఎకరాలను కట్టబెట్టి వ్యాపారం చేసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీరు ప్రజల పక్షాన నిలబడతారా లేక పరిశ్రమల వారికి అండగా నిలబడతారా అని ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష పార్టీ ఇన్చార్జి అయిన మధుసూదన్ యాదవ్ బెంగళూరు కే పరిమితం అవుతారా లేక ప్రజల పక్షాన నిలబడి ప్రతిపక్ష పాత్ర నిర్వహిస్తారా లేదా అని ప్రశ్నించారు. మీకు ఓట్లు అయితే కావాలి కానీ ప్రజల బాధలు పట్టవా అని ప్రశ్నించారు. అధికార ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా పరిశ్రమల వారికే మద్దతు ఇస్తున్నారు తప్ప ప్రజల పక్షాన నిలబడపోవటం దారుణమని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇక నైనా అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజల పక్షాన ప్రజలకు మద్దతు తెలపాలన్నారు. రైతుల దగ్గర నుండి భూములు తీసుకుంటే గొర్రెలు, మేకలు, ఆవులు పరిస్థితి ఏమిటని, అలాగే భూములు లేని గ్రామం ఏ విధంగా సస్యశ్యామలంగా ఉంటుందని ప్రశ్నించారు. నిరక్షరాస్యులు, అత్యధిక జనాభా ఉన్న మా గ్రామంలో ఉద్యోగ అవకాశాలు ఏ విధంగా కనిపిస్తారన్నారు. మీ సొంత ప్రయోజనాల కోసం మా భూములను మా గ్రామాన్ని స్మశానంగా మార్చవద్దని, పచ్చని పంట పొలాలతో సస్యశ్యామలంగా ఉండే మా గ్రామం జోలికి రావద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మహిళలతో ఉలవపాడు ఎమ్మార్వో కి వినతి పత్రం సమర్పించే కార్యక్రమం జరుగుతుందని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంకాల రామసుబ్బారెడ్డి, వాక రాజశేఖర్‌రెడ్డి, నాలం సుబ్బారావు, కొల్లి కోటయ్య, చింతం వెంకటరెడ్డి, సవరం వెంకటేశ్వర్లు, మల్లవరపు శ్రీనివాసులు, పిగిలి నారాయణ, మాణికల రాంబాబు, పిగిలి భాస్కర్, మునగాల జ్వాలారావు, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి నూతన కమిషనర్‌గా నారాయణరెడ్డి బాధ్యతల స్వీకారం

### అభినందనలు తెలిపిన అధికారులు, టిడిపి నేతలు









(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 23)

పొదిలి నూతన కమిషనర్‌గా కె ఎల్ నారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఆయన తాజాగా జరిగిన బదిలీల్లో ఆయన పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా నియమితులయ్యారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఆయనకు తొలుత శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు శాలువా కప్పి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్యాలయ ఆర్ఐ ఆషిష్, శ్రీకాంత్‌రెడ్డి, ఇతర సిబ్బంది నూతన కమిషనర్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

**కమిషనర్‌కు అభినందనలు తెలిపిన టీడీపీ నేతలు**

పొదిలి నగర పంచాయితీ నూతన కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పొదిలి మండల టీడీపీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, ఎస్సీ సెల్ పొదిలి నగర పంచాయతీ అధ్యక్షులు జ్యోతి మల్లిఖార్జున, మాజీ ఎంపిటిసి గాలిముట్టి నరసింహారావు, యువ నాయకులు షేక్ కాలేషా, మౌలాలి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దోషులను శిక్షించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

టిడిపి సంతనూతలపాడు నియోజకవర్గ నాయకుడు, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఆ పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి దారుణ హత్యను సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ ఖండిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు తెలిపారు. ప్రశాంతంగా ఉన్న ఒంగోలు నగరంలో జరిగిన ఈ హత్య జిల్లా ప్రజలను భయాందోళనకు గురిచేసిందన్నారు. హత్యకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకోవాలని, దోషులను శిక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ కోరుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె.మాబు తెలిపారు.

## ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలలో మార్కాపురం భాష్యం హవా




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, ఏప్రిల్ 23)

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎప్పటిలాగే భాష్యం విద్యా సంస్థల హవా కొనసాగింది. ఇంచి 2024- 2025 విద్యా సంవత్సరానికి జరిగిన ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలు బుధవారం ఉదయం విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో మార్కాపురం బ్రాంచ్ భాష్యం పాఠశాల విద్యార్థిని ఎన్. పాలిని సంహిత రికార్డు స్థాయిలో 598 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా ప్రకాశం జోన్ జెడ్ఈవో శ్రీకృష్ణ గణేష్ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కేవీ నాగరాజు మాట్లాడుతూ.. మార్కాపురం బ్రాంచ్ పాఠశాలలోనే విద్యార్థులు మునుపెన్నడూ లేనివిధంగా రాష్ట్ర స్థాయిలో అత్యద్భుతంగా మెరిశారని కొనియాడారు. పాఠశాలకు చెందిన 7 మంది విద్యార్థులు 590 మార్కులకు పైగా మార్కు సాధించారని, వీరిలో పాలికి సంహిత, 598, చైత్ర నిఖిత - 595 మారు (598) కె. పృథ్వీ, ఆర్. భార్గవి 593 మార్కులు, చక్రధర రెడ్డి - 592, వి హేమంత్ 591 మార్కులు, వి. లక్ష్మి మేధ - 590 మార్కులతో మార్కా పురం పట్టణంలోనే తన హవాను ఎప్పటిలాగే కొనసాగించిందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల నుండి పట్టణంలోని ప్రధాన వీధులలో ర్యాలీ' నిర్వహించారు. కార్యక్రమంలో సా పాఠశాల లిటిల్ చాంప్స్ ఇంచార్జ్ మేమసుధ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాలలో ఆర్కిడ్స్ అద్భుత ఫలితాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)



పదో తరగతి ఫలితాలలో ఆర్కిడ్స్ హై స్కూల్ విద్యార్థి టి. సాయి గణేష్ 595 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్




గేరా అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడానికి కారణమైన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ 595 మార్కులు సాధించిన సాయి గణేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీదేవి రెడ్డి, షేక్ మస్తాన్ వలి, ఎన్. కోటి స్వామి, సిహెచ్. లక్ష్మణ్, రవి, అరుణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి దారుణ సంఘటన తీవ్రంగా కలిచి వేసింది మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 23)

జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి దారుణ సంఘటన తీవ్రంగా కలిచి వేసిందని మంత్రి నారాయణ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉగ్రదాడిలో నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూధనరావు మృతి చాలా బాధ కలిగించిందన్నారు. తీవ్ర సంతాపం తెలియచేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉగ్రదాడిలో మృతులకి నివాళులు అర్పిస్తున్నామని పేర్కొన్నారు.

# జనసేన పార్టీ జెండా అవనతం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 23)

జమ్ము కాశ్మీర్‌లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ బుధవారం జనసేన పతాకాన్ని అవనతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, బెల్లంకొండ రామకృష్ణ, బెల్లంకొండ గోపి, షఫీ, శివ సింగ్, వీర మహిళలు పూజా లక్ష్మీ, వాసవి, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, రాచకొండ మణికంఠ, నాసరయ్య, షాకీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిట్స్‌లో జమ్మూ కశ్మీర్ ఉగ్రదాడిలో మృతి చెందిన బాధితుల పట్ల సానుభూతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 23)

జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో నిర్దోష పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన పట్ల కిట్స్-ఎన్ఎఎస్ఎసఎ యూనిట్ తీవ్రంగా ఖండించింది. ఈ దారుణమైన ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ నేపథ్యంలో కిట్స్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు, సిబ్బంది అందరూ తమ తమ స్థానాలలో రెండు నిమిషాల మౌన ప్రార్ధన చేశారు. ఈ మౌన ప్రార్ధన ఉదయం 11:27 నుండి 11:29 గంటల వరకు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సంఘీభావంగా ముందుకు వచ్చి బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలిచారు. ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకూడదని ఆకాంక్షించారు.

# వెంకుపాలెంలో పశువుల నీటి తొట్టెను ప్రారంభించిన ఏపిడి భాస్కరరావు





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 23)

మండలంలోని వెంకుపాలెం గ్రామంలో బుధవారం టిడిపి మండల ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర అధ్యక్షతన పశువుల నీటి తొట్టెను ప్రారంభించారు. దీనిలో భాగంగా ఏపీ డి భాస్కరరావు మాట్లాడుతూ వేసవికాలంలో పశువుల దాహం తీర్చడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు, పశువులకు నీటిని సులభంగా అందుబాటులో ఉంచడానికి ఉపయోగపడతాయి. ఈ తొట్టిలు పశువులకు నీరు లేక వడదెబ్బ ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుతాయి. నీరు అందుబాటులో ఉంచటం వలన వేసవిలో నీరు తక్కువగా ఉన్నప్పుడు ఈ తొట్టెలు పశువులకు తాగటానికి నీటిని సులభంగా అందిస్తాయి. పశువులకు నీరు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, టిఏ అనిల్, ఈసీ కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మల్లికార్జునరావు, నాయకులు మాదాల ప్రసాద్, నరసింహ, నరేష్, సుబ్బరామయ్య, నరేంద్ర, గ్రామంలోని పాడి రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం ఈ దేశానికి పట్టిన పీడ

## వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకులకు వైసీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 23)

ఉగ్రవాదం దేశానికి మాయని మచ్చగా మిగిలిపోయింది అమాయకులను ఎంతోమందిని పొట్టన పెట్టుకుంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. కాశ్మీర్లో ఉగ్రవాదుల తుపాకీ గుళ్లకు బలైన దాదాపు 35 మంది పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని, ఈ దురాగతానికి పాల్పడిన ఉగ్రవాదులను తుద ముట్టించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురు గాంధీ విగ్రహం ఎదుట కొవ్వొత్తుల ర్యాలీ చేసి మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి ఉగ్రవాదం పెనుముప్పుగా మారుతుందని, ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలిగొంటుందని అన్నారు. పాకిస్తాన్ అండదండలతో ఉగ్రవాదులు నేరుగా సైనికులతో పోరాడే దమ్ము ధైర్యం లేక ఇలా అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్నారని అన్నారు. ఎన్నో సందర్భాల్లో ఉగ్రవాదులను మట్టుపెడుతున్నా ఉగ్రవాదం క్యాన్సర్ లా భారతదేశాన్ని పట్టిపీడిస్తుందన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని, ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై ఉపేక్షించకుండా త్వరితగతిన దోషులను పట్టుకొని కఠినమైన శిక్ష వేయాలని కోరారు. ఇటువంటి దురాగతాలను ఎవ్వరూ ఎప్పటికీ క్షమించకూడదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి చుండూరు రవిబాబు, నగర పార్టీ అధ్యక్షుడు కటారి శంకర్, కార్పొరేటర్ ఇమ్రాన్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 23)

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కార్పొరేటు స్కూలు దీటుగా ప్రతిభను కనపరిచారు. అన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస రావు అన్నారు. పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫస్ట్ ర్యాంకు సాధించిన దేవరగట్టు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎం పూజిత 579/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఓబులక్కపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో వి. ప్రవీణ్ 574, స్థానికవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి 574 ఓ. గౌతమ్ షాన్ మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారు. ఓబులకపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో డి .దివాకర్ 571 మార్కు సాధించి మూడో స్థానం నిలిచారు. నాలుగో స్థానంలో వైడిపాడు గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో జే.సుమశ్రీ 561 మార్కు సాధించారు. బద్వీడు చెర్లోపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో డి. శ్రీ వర్షిని 534 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. సాధించారు. సుంకేసుల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏ.కావ్య 549 మార్కులు సాధించారు. ఎం.మల్లీశ్వరి 549 మార్కులు సాధించారు. మండలంలో విద్యార్థులు 1135 మంది విద్యార్థులు ఉండగా 52 మంది ఫెయిల్ అయ్యారు. 91:17% పాసయ్యారు. ఈ సందర్భంగా బి.చెర్లోపల్లి పాటశాలలో ప్రధానోపాధ్యాయులు రత్న శంకర్ నాయక్ , ఉపాధ్యాయులు బాలికలను మండల విద్యాశాఖ అధికారులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# మతోన్మాదుల పిరికిపందల చర్యలను ఖండిస్తున్నాం

## మారువేషాల్లో పదిమంది వచ్చి అమాయకుల ప్రాణాలు బలి తీసుకున్నంత మాత్రాన జాతి సమైక్యతను దెబ్బ తీయలేరు

## జనసేన నాయకులు కిషోర్ గునుకుల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 23)

భాదితుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ దేశం మొత్తం ఈ రోజున ఐక్యతను స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యతను గుర్తు చేసుకుంటూ ఈ మూడు రోజుల సందర్భంగా సంతాపం తెలుపవల్సిందిగా కోరుతున్నాం. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలను అనుసరించి జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో జమ్మూ కాశ్మీర్ పహల్గామ్, బైసరన్ లో ఉగ్రవాద దాడిలో బలైన భారతీయులకు కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటిస్తూ గోమతి నగర్ నందు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జెండా అవనతం చేసి సంతాపం తెలియజేశారు. పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటి మూడు రోజులు సంతాప దినాలుగ ప్రకటించిన ఈ మూడు రోజులు అనగా బుధవారం సాయంత్రం 6:00కి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద క్యాండిల్ ర్యాలీ, గురువారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద కాండిల్ ర్యాలీ, శుక్రవారం సాయంత్రం అంబేద్కర్ బొమ్మ వద్ద మానవహారంతో సంతాపం తెలిపి జాతి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,కిషోర్ గునుకుల,సుందర్ రామిరెడ్డి, జమీర్, శ్రీరామ్, కృష్ణారెడ్డి, రవి,కొట్టె వెంకటేశ్వర్లు, పావుజెన్ని చంద్రశేఖర్, హరిరెడ్డి,కాకు మురళి, నాగిశెట్టి మురళి, బిల్లా ఉదయ్, యాసీన్, పవన్, రాజేష్, వెంకట్, ఆబిద్,వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర దాడిని నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శన



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 23)

వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కొవ్వొత్తులు ప్రదర్శించి నివాళు లర్పించారు. అమాయక పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపంద చర్యగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అభివర్ణించారు. పర్యాటకుల పై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని అన్నారు. ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించకూడదన్నారు. ఇలాంటి దాడులకు అడ్డుకట్ట వేసేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా ముష్కర మూకలను ఆట కట్టించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.






On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com